# సునామీలో బీఆర్ఎస్ కొట్టుకెళ్లడం ఖాయం



- బై బై కేసీఆర్!
- ఆయన్ను ఫాంహౌస్‌కు పంపేందుకు ప్రజలు సిద్ధం
- కేసీఆర్ దోపిడీ సొమ్మును ప్రజలకు పంచుతాం
- నేను, నా సోదరి ప్రజలకు సిపాయిలుగా పని చేస్తాం
- మీకు ఎప్పుడవసరమైతే అప్పుడు రాష్ట్రానికి వస్తాం
- రాష్ట్రంతో మాది రాజకీయం కాదు.. కుటుంబ బంధం
- కాంగ్రెస్ ఓటమికి కలిసి పనిచేస్తున్న మూడు పార్టీలు
- బీజేపీ సూచనతోనే వివిధ రాష్ట్రాల్లో మజ్లిస్ పోటీ
- పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తాం
- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.1200 ఇస్తాం
- గిగ్ వర్కర్లకు రాజస్థాన్ తరహా విధానం అమలు
- నాంపల్లి, మల్కాజిగిరి రోడ్ షోల్లో రాహుల్
- యూసుఫ్‌గూడ నుంచి నాంపల్లికి ఆటోలో ప్రయాణం

యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు: "రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ వచ్చింది. ఈ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం. కేసీఆర్‌ను ఫాంహౌజ్‌కు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కేసీఆర్‌కు ప్రజలు బైబై చెబుతున్నారు. ఆయనకు బైబై చెప్పాల్సిన సమయం వచ్చింది కూడా" అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఆశించిన ఏ ఒక్క కోరిక నెరవేరలేదని, కేసీఆర్ కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని, నిరుద్యోగులకు మాత్రం రాలేదని తప్పుబట్టారు. నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లో మంగళవారం నిర్వహించిన ఎన్నికల సభకు ఆయన ఆటోలో వచ్చారు. అలాగే, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎవరికి వారుగా వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేసిన రాహుల్, ప్రియాంక చివరి రోజు మల్కాజిగిరిలో ఒకే వేదికపై కనిపించారు. స్థానిక అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుకు మద్దతుగా ఆనంద్‌బాగ్ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు నవ్వుతూ అభివాదం

మిగతా 4లో

# హుస్నాబాద్ టూ గజ్వేల్.. 96 ప్రజా ఆశీర్వాద సభలు

- తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదిక
- తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతం
- వరంగల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్య మంత్రి కెసిఆర్
- ముగిసిన ప్రచార ఘట్టం



యదార్థవాది, వరంగల్, 28 నవంబరు : తెలంగాణ చరిత్ర వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షీభూతంగా ఉన్న ఈ వరంగల్ వీరభూమికి తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని సీఎం కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ఆఖరి రోజైన మంగళవారం వరంగల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ఉద్యమంలో అతి భారీ బహిరంగ సభ ఈ వరంగల్ నగరంలోనే జరిగిందని, భద్రకాళీమాత ఆశీర్వాదంతో మనం తెలంగాణ సాధించుకున్నమని అన్నారు. అమ్మవారికి కిరీట ధారణ చేసి తాను మొక్కు కూడా చెల్లించుకున్నానని తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'అన్నింటికన్నా మించి వరంగల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఏందంటే.. రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం పెట్టడం, చెరువులు బాగు చేసుకునే కార్యక్రమానికి మిషన్ కాకతీయ అని పేరు పెట్టడం. ఇది కాకతీయ రాజులకు తెలంగాణ ప్రజలు అర్పించిన నిజమైన నివాళి అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నా. నేను ఉద్యమాన్ని తలకెత్తుకున్న సందర్భంలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రజాకవి కాళోజీ గారిని, నాకు ఆ రోజు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారిని నేను మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నా. ఈ సందర్భంగా నేను చెప్పేదేందంటే ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలె. మీరు వేసే ఓటు తెలంగాణతోపాటు వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయిస్తది. కాబట్టి అసుంటి ఓటును ఆషామాషీగా వేయవద్దు. మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి వేయాలె. అప్పుడే మంచి జరుగుతది. కాబట్టి మీ గ్రామాలల్లో బాగా చర్చించి, మంచి పార్టీ ఏదో, మంచి అభ్యర్థి ఎవరో తేల్చుకుని ఓటేయాలె' అని సూచించారు.'కాంగ్రెస్ నేతలు తమ పార్టీ గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యం అంత దరిద్రపు రాజ్యం ఇంకోటి లేదు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో అరాచకాలు జరిగినయ్. తెలంగాణ

మిగతా 4లో

# వంద కోట్లు ఉఫ్!

- నియోజకవర్గాల్లో కట్టలు తెగుతున్న నోట్లు
- పది చోట్ల ఒక్కో అభ్యర్థి ఖర్చు వంద కోట్ల పైనే..
- 25 చోట్ల అభ్యర్థులందరి ఖర్చు 100-150 కోట్లు
- ఓటుకు రూ.3000-5000 దాకా పంపిణీ
- ప్రతి స్థానంలో సగం మందికి పంచడమే లక్ష్యం



యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు: ఎన్నికల్లో ప్రచార ఘట్టం ముగియడంతో రాజకీయ పార్టీలు ఇక ప్రలోభాల పర్వానికి తెరతీశాయి. గెలుపే లక్ష్యంగా ఎంత డబ్బు అయినా ఓటర్లకు పంచడానికి సిద్ధపడుతున్నాయి. ఓటర్లవారీగా, కాలనీల వారీగా, కులాల వారీగా, సంఘాల వారీగా, గ్రూపుల వారీగా డబ్బు పంచుతున్నాయి. ఈ పంపిణీ ఎక్కడిదాకా వెళ్లిందంటే.. కొన్ని నియోజకవర్గాల్లో ఒక్క అభ్యర్థే రూ.100 కోట్ల దాకా ఖర్చు చేసేంత! రాష్ట్రంలో 8-10 మంది అభ్యర్థులు ఈ స్థాయిలో ఖర్చు చేసేవారున్నారు. ఇక ఒకే నియోజకవర్గంలో అన్ని పార్టీల అభ్యర్థులు కలిసి

మిగతా 2లో

# తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా పోలింగ్ కేంద్రాలు



యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు: రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలు ఈనెల 30వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుంది. 3.26 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోనున్నారు. వీరి కోసం 35655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఓటు వేయడానికి ఓటర్లను ఆకర్షించడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడే విధంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దనున్నారు. ఆకర్షణీయంగా అలంకరించనున్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు, మహిళలు, దివ్యాంగులు, యువత సిబ్బందిగా పోలింగ్

మిగతా 3లో

# 17 రోజుల ఎదురు చూపులకు శుభం కార్డు..

## టన్నెల్ నుంచి బయటకొచ్చిన కార్మికులు



దెహ్రాడూన్, నవంబర్ 28: ఒకటి కాదు, రెండో కాదు.. ఏకంగా 17 రోజుల సుదీర్ఘ ఎదురుచూపులకు శుభంకార్డు పడింది. మొక్కవోని సంకల్పంతో నిర్విరామంగా కొనసాగించిన కృషి ఫలించింది. ఇన్నిరోజుల పాటు టన్నెల్‌లోనే చిక్కుకున్న 41 మంది కార్మికులు సురక్షితంగా ప్రాణాలతో బయపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రార్థనలు ఫలించి, ఎట్టకేలకు ఉత్తరకాశీ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. నిర్మాణం దశలో ఉన్న సొరంగం ప్రమాదవశాత్తూ కూలడంతో.. 17 రోజులపాటు భూగర్భ బందీలుగా బిక్కుబిక్కుమంటూ గడిపిన కార్మికులు ప్రాణాలతో బయటకొచ్చారు. రెస్క్యూ బృందాలు వారిని సురక్షితంగా కాపాడాయి. స్ట్రెచర్ సహాయంతో ఒకరి తర్వాత మరొకరిని బయటకి తీసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా రెస్క్యూ బృందాలు చేపట్టిన 'ర్యాట్ హోల్ మైనింగ్' టెక్నిక్.. ఈ రెస్క్యూ విజయవంతం అవ్వడానికి కారణమైంది. అత్యాధునిక మెషిన్లు, ఆగర్లు విఫలమైన చోట.. నిపుణుల సలహాతో ప్రారంభించిన ఈ 'ర్యాట్ హోల్ మైనింగ్' వేగంగానే కార్మికులను చేరుకుంది. డ్రిల్లింగ్ తర్వాత పైపింగ్ చేశారు. అనంతరం స్ట్రెచర్ ద్వారా కార్మికులను బయటకు తీసుకురావడం

మిగతా 7లో

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

## సీఈఓ వికాస్ రాజ్



యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు: రాష్ట్రంలో ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) వికాస్ రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగియడంతో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారం చేయవద్దని ఆయన సూచించారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉందని, ఐదుగురు కంటే ఎక్కువగా ఒకే దగ్గర గుమిగూడవద్దన్నారు. ప్రచారం ముగిసినందున నియోజకవర్గంలో ఓటు లేని స్థానికేతరులు వెంటనే నియోజకవర్గాన్ని విడిచి వెళ్లాలని తెలిపారు. బీఆర్‌కేఆర్ భవన్‌లో మంగళవారం అడిషనల్ సీఈవో లోకేశ్ కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవో సత్య వాణితో కలిసి మీడియా సమావేశంలో వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఈవీఎంల మూడో విడత ర్యాండమైజేషన్ మంగళ

మిగతా 3లో

# డబుల్ ఇంజన్ కోసం బీజేపీ గెలుపు అవసరం



యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు : తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రచారానికి ముందు లాస్ట్ పంచ్ ఇచ్చారు. తెలంగాణ ఏ ఒక్కరి ద్వారానో, ఏ ఒక్కరో కోసమో రాలేదని చెబుతూ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. 12 వందల మంది ఆత్మ బలిదానం, నాలుగు కోట్ల మంది ప్రజల గొంతు కలిస్తేనే తెలంగాణ సిద్ధించిందన్నారు. ఈ క్రమంలో తెలంగాణను రెండు టర్మ్‌లు పాలించిన బీఆర్ఎస్‌పై ఆయన ఘాటు ఆక్షేపణలు చేశారు. ప్రత్యేకించి ఏ నీళ్లు, నిధులు, నియామకాల కోసమైతే తెలంగాణ తెచ్చుకున్నామో ఆ కల ఇప్పటికీ సాకారం కాకపోగా రాష్ట్రం అన్యాయానికి గురైందన్నారు కిషన్ రెడ్డి నీటి కేటాయింపులో తెలంగాణకు జరుగుతున్న

మిగతా 7లో

# అయ్యా బాంచన్ దొర బతుకులు పోవాలి

- కెసిఆర్ మోడీ ఇద్దరు ప్రజలను మోసం చేస్తున్నారు
- బిజెపి బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలు
- కేసీఆర్ మోడీ మధ్య రహస్య ఒప్పందం
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే
- మంథని విజయభేరి సభలో విజయశాంతి



యదార్థవాది, మంథని, 28 నవంబరు : పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అయ్యా బాంచన్ దొర అనే విధంగా బతకాల్సి వచ్చిందని అలాంటి పార్టీని గద్దదించే అవకాశం ప్రజలకు వచ్చిందని, పేదల

మిగతా 5లో

# వర్చువల్‌గా 12 విద్యుత్ స్టేషన్లు ప్రారంభం



యదార్థవాది, విజయవాడ, 28 నవంబరు : విద్యుత్ సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయని సీఎం జగన్ ప్రకటించారు. 12 సబ్ స్టేషన్లను ప్రారంభించిన సీఎం జగన్ వాటిని స్థానికులకే అంకితం చేస్తున్నామని ప్రకటించారు. రైతులకు 9 గంటల విద్యుత్ పగటి పూటే ఇవ్వాలని అధికారంలోకి రాగానే నిర్ణయించామని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగ చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 28 సబ్ స్టేషన్లకు ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీకారం చుట్టింది. సీఎం జగన్ వర్చువల్ విధానంలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవాలు చేశారు. 14 జిల్లాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం అవుతోందని సీఎం జగన్ తెలిపారు. 28 సబ్ స్టేషన్లలో

మిగతా 6లో



యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా ఎయిర్పోర్టులో తెలంగాణ బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అప్సర్ పాషా ను అభినందించారు. ఈసారి ఎన్నికలలో మైనార్టీ మోర్చా నిర్వహించిన పాత్ర ను ఆయన అభినందించారు. అంతేకాకుండా మునుముందు ముస్లింల కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ముందు ముందు రాబోయే రోజులలో పసుమందా ముస్లింలు అందరూ అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందుతారని ఆయన సూచించారు.

పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నట్లు ఉమ్మడి జిల్లాలో ఉన్న 10 సీట్లలో ఒక్కటి కూడా అధికార బియర్ ఎస్ పార్టీ గెలవడం లేదని స్పష్టం చేసారు. కాంగ్రెస్ తోపాటు విపక్షాలు బలపరిచిన సిపిఐ కొత్తగూడెం అసెంబ్లీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం సోమవారం సాయంత్రం ఆయన లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లోరిగూడెం, కాంట్రాక్టు కాలనీలలో ఒప్పిగ్గా ప్రచారం నిర్వహించారు. సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు పై ఎన్ని కుట్రలు చేసినా ఆయన విజయాన్ని ఆపలేరని సీతారాములు అన్నారు. ధన బలం, స్వార్థ నాయకుల బలం టీఆర్ఎస్ పార్టీ వైపు ఉంటే కూనంనేని వైపు నియోజకవర్గంలోని సామాన్య ప్రజలు ఉన్నారని చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి తొట్టి పథకాలు పెట్టి సామాన్య ప్రజల దగ్గర ఆ పార్టీ నాయకులు కమిషన్ ల రూపంలో కొట్లాడి రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. బాధితుల శాపం ఎన్నికల్లో చూడబోతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గం లోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం స్వార్థం కోసం ఓట్ల కోసం ప్రవేశపెట్టిన పథకాలే అధికార బీఆర్ఎస్ కు ఉరితాళు



అవుతున్నాయని సీతారాములు స్పష్టం చేశారు. ఇచ్చేది ప్రతి యూనిట్లు అయితే నాయకులు కార్యకర్తలు వసూలు పది రెట్లు అధికంగా లబ్ధిదారులకు ఆశపెట్టి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. అందుకే కొత్తగూడెం తో పాటు జిల్లాలోని బిఆర్ఎస్ అభ్యర్థులను కసికొద్ది ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. అక్రమ సంపాదన దండిగా ఉన్న టిఆర్ఎస్ అధిష్ఠానం ప్రతిపక్ష పార్టీ నాయకులను ప్రలోభ పెట్టి తమ పార్టీలో చేర్చుకుంటున్న పరిణామాలని ప్రజల దృష్టిలో ఉన్నాయన్నారు. నేతల వెంట కింది కార్యకర్తలు ప్రజలు ఎవరు వెళ్లలేదన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆయన కూనంనేని గెలుపు ద్వారా బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.



సంస్థల ఉద్యోగులకు 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఎన్నికల సామాగ్రి ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున 29వ తేదీన సెలవు ప్రకటించినట్లు ఆమె తెలిపారు. 30వ తేదీన వ్యాపార సముదాయాలు, వివిధ పరిశ్రమలలో విధులు నిర్వహించే సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని పరిశ్రమలు, కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫ్యాక్టరీలు, దుకాణాలు, సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవును ఇవ్వాలన్నారు. పోలింగ్ జరిగే గురువారం 30 న నిర్లక్ష్యం చేయకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆమె కోరారు. అందుకే అందరికి వీలుగా ఉండాలని సెలవు ప్రకటించినట్లు చెప్పారు. అలాగే పోలింగ్ విధులు నిర్వహించిన సిబ్బందికి మాత్రమే డిసెంబర్ 1వ తేదీన ప్రత్యేక సెలవు ప్రకటించామని కలెక్టర్ చెప్పారు.

## టేకులపల్లి మండలంలో పోలీస్ శాఖ ఎన్నికల మార్చ్



యదార్థవాది, టేకులపల్లి - 28, నవంబర్ : ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రం టేకులపల్లి లో పోలీసులు మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీస్ పలు సూచనలు, సలహాలు మంగళవారం ఇచ్చారు. ప్రజలు, నాయకులు ఎన్నికల నియమావళి విధిగా భావించి పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రమణమూర్తి పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ స్టేషన్ ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గుంపులు ఉండకూడదన్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రచారం ముగిసిందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ఎవరు నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం చేయొద్దని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఎవ్వరు ఉండొద్దని స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో నాయకులు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని ఎంతటి వారినైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత పోలింగ్ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ను నిర్భయంగా వినియోగించు కోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ. ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు రమణారెడ్డి, కరుణాకర్, గిరిధర్ రెడ్డి, సిఆర్పిఎఫ్ సిబ్బంది, 150 చత్తీస్గఢ్ పోలీసులు, 100 మంది స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రజలతో 45 ఏళ్ళ ఆత్మీయ, ఉద్యమ అనుబంధాలు

- ప్రజా సమస్యలే పై పోరాటమే జీవితంగా గడిపాను
- కొత్తగూడెం లో ఎమ్మెల్యే గా గెలిపించండి : సిపిఐ అభ్యర్థి కూనంనేని



యదార్థవాది, కొత్తగూడెం బ్యూరో - 28, నవంబర్ : ప్రజా సమస్యలు, సామాజిక పోరాటాలతోనే 45 ఏళ్లుగా తన జీవితం సాగించానని సిపిఐ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలతో దాశాబ్దాలుగా విడదీయలేని అనుబంధాలు, ఆత్మీయతలు పెనవేసుకొని ఉన్నాయని గుర్తు చేసారు. ప్రజల సమస్యల కోసం... ప్రజల మధ్య నిజాయితీగా జవాబుదారి తనంతొ బాధ్యతాయుతంగా రాజకీయాలు చేసినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాంగ్రెస్, టిడిపి,సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, టీజేఎస్ లు బలపరిచిన సిపిఐ అభ్యర్థి సాంబశివరావు నియోజకవర్గంలోని పాత పాల్వంచ, మామిడి తోట కాలనీ, అశోక్ నగర్ కాలనీ లలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆ మేరకు ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఇంటికి వచ్చి పెద్ద కొడుకుగా సేవలందిస్తానని చెప్పారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేల చేతుల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కార్మిక కర్షక పక్షపాతిగా సిపిఐ పార్టీ ఎప్పుడు నియోజకవర్గంలో మీకు అండగా ఉంటుందన్నారు. కొత్తగూడెం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఇంటి స్థలాలతోపాటు, ఇళ్లు నిర్మించుకునేందుకు గత 30 ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ అనేక త్యాగాలు చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సంతోషం వ్యక్తం చేశారు. తన గెలుపు కోసం వారు కూడా సిపిఐ కార్యకర్తల్లా పని చేస్తుండటం తనకు గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా సిపిఎం, టిడిపి, టీజేఎస్ న్యూడెమోక్రసీ ప్రజాపంథా పార్టీల శ్రేణులు కూడా ఎంతో బాధ్యత తనను గెలిపించేందుకు పడుతున్న పాట్లు శ్రమను తాను గుర్తుంచుకుంటానని చెప్పారు. తన గెలుపు కోసం అన్ని పార్టీలు నాయకులు కార్యకర్తలు రాత్రి పగలు పనిచేస్తున్నారని ఈ పరిణామం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. తప్పకుండా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలు ప్రజలకు ఆశాజనకంగా ఉన్నాయని ఈ పథకాలు కమ్యూనిస్టుల ఆకాంక్ష మేరకు ఉన్నాయన్నారు. ఇప్పుడున్న తెలంగాణ ప్రజానీకానికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో ఆర్థిక బలాన్ని ఇస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు సహకారం అందిస్తామన్నారు. గతంలో కొత్తగూడెంలో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తాను నియోజకవర్గానికి ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చానని గుర్తుచేశారు. ఆనాటి పథకాలని ఈనాటి నాయకులు చేస్తూ వారేదో కొత్తగా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను గాని తన అనుచరులు గాని సిపిఐ క్యాడర్ గాని అక్రమాలకు అవినీతికి పాల్పడినట్లు ఎవరైనా రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అన్నారు. కోట్లాది రూపాయల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేసిన ఏనాడు కమిషన్ల కోసం కక్కుర్తి పడలేదన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పథకాలు నాణ్యమైన అభివృద్ధి పనులు మాత్రమే చేశామన్నారు. కొత్తగూడెంలో ప్రజలలో ఉన్న తన బలాన్ని చూసి ఓర్వలేక తన పై తప్పుడు ప్రచారాలు, వింత పోకడలకు జలగం వెంకట్రావు, వనమా వెంకటేశ్వరరావు లు పాల్పడుతున్నారని చెప్పారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, గుంటి జగన్ మైనార్టీ నాయకులు, దళిత సంఘాల నాయకులు సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామిగా సత్తుపల్లి ని వుంచాను : సండ్ర

### రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలి..



యదార్థవాది, సత్తుపల్లి - 28 నవంబర్ : అన్నివిధాల అభివృద్ధిలో సత్తుపల్లిని అగ్రగామిగా నిలిపానని, ఇంకా ఎంతో అభివృద్ధి చేయటానికి మరోసారి తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కోరారు. మంగళవారం సత్తుపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలు, అంశాలు ఎన్నికల వరకే పరిమితం కావాలన్నారు. మానవీయ కోణంలోనే అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపానని చెప్పారు. అందుకే మరోసారి సారి కూడా ఎమ్మెల్యేగా గెలిపించాలని సండ్ర కోరారు. ఎమ్మెల్యే గా. మాత్రమే ఉన్నప్పటికి మంత్రుల స్థాయిలో అభివృద్ధి చేశానన్నారు. ఈ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు ఏమిటో నాకు ప్రతిదీ తెలుసన్నారు. వర్గ వైశ్యామ్యాలు కక్ష సాధింపులు తనకు ఉండవన్నారు. వ్యక్తిగత పనుల కోసం తన వద్దకు వచ్చే వారిని గుర్తించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించానని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సైతం ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. అభివృద్ధి కాముకుడిగా ఉన్నందున నిధులను సాధించడం జరిగిందన్నారు. నాకు తెలియక ఏవైనా పొరపాట్లు జరిగితే తప్పు తెలిసి నేను ఏ తప్పు చేయలేదన్నారు. నేను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయినా సత్తుపల్లిని జిల్లా కేంద్రంగా చేయటమేనన్నారు. ఇది కచ్చితంగా నెరవేరుతుందన్నారు. సత్తుపల్లిలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కల్లూరులో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానన్నారు. కుర్నవల్లి, చెన్నూరు లను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయిస్తామన్నారు. పెనుబల్లి, వేంసూరు మండలాల మధ్యలో కొన్ని గ్రామాలను కలిపి మండల కేంద్రం చేస్తానన్నారు. కల్లూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ముస్లిం మైనార్టీలకు ఒక కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానన్నారు. తల్లాడలో జూనియర్ కళాశాల, సత్తుపల్లి బండి శోభనాచలం జూనియర్ కళాశాలను రాజ్యసభ సభ్యులు బండి పార్థసారరెడ్డి ఆర్థిక సహకారంతో నూతన భవనాల నిర్మాణం తోపాటు క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. పారిశ్రామిక వేత్త రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి సంపూర్ణ సహకారం సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బి ఆర్ఎస్ నాయకులు కుసంపూడి రామారావు, యాగంటి శ్రీనివాసరావు, మట్టా ప్రసాద్, శీలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి జారేకు సొంత వర్గంతోనే నష్టమా.!?

- తొలి నుంచి పార్టీలో ఉన్న కాంగ్రెస్ నేతల్లో వసంతృప్తి
- గెలిచే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం నష్టం చేసేలా ఉంది..!!

యదార్థవాది, కొత్తగూడెం బ్యూరో - 28, నవంబర్ : మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి పరియు దుగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణకు గెలుపు ధీమాతో ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ పరిణామాలను అంచనా వేయటంలో వెనకబడి ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జారే టికెట్టు తెచ్చుకున్న లగాయతు అప్పటివరకు కాంగ్రెస్లో ఉన్న పార్టీ వదిలి టిఆర్ఎస్ లో చేరారు. కానీ కింది స్థాయి కార్యకర్తలు పార్టీని నమ్ముకుని ఉన్నారు. ఇలాంటి వారిని ఇలాంటి వారిని ఆదరించాల్సింది పోయి నిర్లక్ష్యం చేస్తుందని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఈ పరిణామాలు నష్టాన్ని కలిగించే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రంలోనే కాక దేశం మొత్తం చూపును ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడ్డాక రెండు దఫాలు గెలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ మరోసారి అధికారాన్ని చేపట్టేందుకు అని వస్త్రాలు ప్రయోగిస్తుంది. ఆర్థిక బలంతో పాటు నాయకత్వపు బలం టిఆర్ఎస్కు దండిగా ఉంది. కానీ ప్రజల్లో ఏదో అండర్ కరెంట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్టు తెలుస్తుంది. పెద్ద నాయకులు ఆర్థిక బలం బిఆర్ఎఫ్ వైపు ఉంటే సామాన్య జనాలు మాత్రం ఎందుకో ఈ దఫా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు పరిస్థితులు స్పష్టంగా ఉన్నాయి. కాగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజా సేవకుడిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి జారేకు మంచి పేరు ఉంది. బడా నాయకులు ఇతని ఇతని వెంట లేకున్నా స్థానిక మాస్ ప్రజల బలం మాత్రం ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు ఓటర్లలో బాగా ప్రాచుర్యం పొందాయి. దీంతో జారే విజయ అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా మాజీ ఎంపీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అనుచరుడైన జారేకు టికెట్ ఇప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. కానీ తన రాజకీయ అభిమానికి ఎమ్మెల్యేగా విజయం సాధించి కానుక ఇస్తారో లేదో సందేహాలు కనిపిస్తున్నాయి. అనిపిస్తుంది. జారే వ్యక్తిగతంగా వ్యక్తిగతంగా రాత్రి పగలు సైనికుడిలా పని చేస్తున్నప్పటికీ అతని వెనుక ఉన్న మండల లీడర్లు మాత్రం డబ్బుకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తుంది. మొదటి నుండి కాంగ్రెస్లో ఉన్న నాయకులు కార్యకర్తలు జారేపై చాలా అసంతృప్తిగా ఉన్నారు. తమ ప్రత్యర్థి అయిన మెచ్చ నాగేశ్వరరావు గెలుపు కోసం విచ్చలవిడిగా ధనం పరిస్థితులు కనిపిస్తున్నాయి. జారే మాత్రం అసలైన కాంగ్రెస్ వాదులను పట్టించుకోవటం లేదని స్పష్టంగా తెలుస్తుంది. గ్రామాల స్థాయిలో ప్రచారాల కోసం అయ్యే ఖర్చులకోసం కూడా ఇవ్వకుండా పొంగులేటి వర్గీయులైన నాయకులు తమ పట్ల హీనంగా చూస్తున్నారని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు నొచ్చుకుంటున్నారు. జారే వ్యక్తిగతంగా మంచివాడైనప్పటికీ అతను నమ్ముకున్న మండలాల పొంగులేటి వర్గం నాయకుల వ్యవహార శైలి అభ్యంతరకరంగా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కావలసిన ఖర్చులకోసం పైనుంచి అధినేత డబ్బులు కొరత లేకుండా చూస్తున్నప్పటికీ కొందరు పొంగులేటి వర్గీయులు డబ్బులు నొక్కేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలి నుండి కాంగ్రెస్లో ఉన్న కార్యకర్తలు, నాయకులను అనుమానపు చూపులతో పొంగులేటి వర్గం చూస్తుందని అంతర్గత విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు పోలింగ్ రోజు ఎటువైపు దారితీస్తాయోనని కాంగ్రెస్ అభిమానులు ఆవేదన చెందుతున్నారు. పొంగులేటి వర్గీయులుగా కొనసాగుతున్న చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన ఐదుగురు ముఖ్య నేతలు తమ వైఖరి వల్ల అభ్యర్థి జారే కు నష్టం చేస్తున్నారని స్పష్టంగా సంకేతాలు కనిపిస్తున్నాయి. చంద్రుగొండ మండలంలో త్రిమూర్తులుగా వ్యంగంగా పిలుచుకుంటున్న ఆ ముగ్గురి వల్ల మండలంలో పార్టీ నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తొలి నుండి పార్టీని నమ్ముకుని ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాత్రం వీరి పట్ల తీవ్ర అసంతృప్తిగా వున్నారు. తొలి నుంచి ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఏదైనా సమస్య ఈ ముగ్గురి దృష్టికి తీసుకెళ్లిన సందర్భాల్లో నిర్లక్ష్య వైఖరి, వంటెద్దు పోకడలు చూపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అన్నపురెడ్డిపల్లి లోను ఒక నాయకుడు సర్వం తానై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అప్పటివరకు కాంగ్రెస్ ను నమ్ముకుని ఉన్న నాయకులు కార్యకర్తలు ఈయన వ్యవహారం పట్ల చాలా అసంతృప్తిగా ఉన్నారు. ఇతని వైఖరి నచ్చక చాలామంది కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. బలమున్న కాంగ్రెస్ చాలా బలహీన పడింది. ముందు నుంచి ఉన్న సీనియర్ నాయకులు ఆ నాయకుడికి సూచనలు సలహాలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలుస్తుంది. ఈ పరిణామాలు కాంగ్రెస్ అభ్యర్థి జారేకు తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా జారే విజయం సాధిస్తే కేవలం కాంగ్రెస్ పథకాలు మాత్రమే కారణం అవుతాయని విశ్లేషకులు చెప్తున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరావుకు ప్రజల్లో అంతగా బలం లేదనేది స్పష్టంగా తెలుస్తుంది. టిడిపి నుంచి కాంగ్రెస్ విపక్షాల మద్దతుతో వెలసిన ఈయన గారు టిఆర్ఎస్ లో మారినప్పటికీ ఇంటికి పరిమితమై ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. మంజూరు చేసినప్పుడు మాత్రమే మెచ్చ ఇల్లు వదిలి మండలాల్లో తిరిగినట్టు చెప్తున్నారు. గతేడాది సుమారు 800 కోట్ల వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్న ధీమాతో మెచ్చ ప్రకటించి అదే తన విజయానికి నాంది అంటున్నారు. ఆర్థిక బలం నాయకుల బలం మాత్రం ఈయన వైపు కనిపిస్తున్నప్పటికీ అంతర్గత శకునాలు చాలా వెంటాడుతున్నాయి. ఇలా టిఆర్ఎస్ లో ఉన్న ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాల్సిన కాంగ్రెస్ అభ్యర్థి జారే ఎక్కడో నిర్లక్ష్యం చేస్తున్నారని సొంత క్యాడర్ ఆరోపిస్తుంది. మరో వైపు టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్లో అండర్ కరెంట్ ప్రవహిస్తుంది.

కాంగ్రెస్ 6 గ్యారంటీలు కూడా జారే గెలుపుకు కారణం కాబోతున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. అయినప్పటికీ చాలా అప్రమత్తంగా ఉండాల్సిన కీలకమైన ఎన్నికలివి. ప్రతి ఓటు అభ్యర్థులకు ప్రాణప్రదమైనదిగా భావించాల్సిన తరుణమిది. చాలా కాలంగా పొంగులేటి వర్గీయుడిగా ఉన్న జారేకు టికెట్ ఇప్పించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఎమ్మెల్యేగా గెలిచి పొంగిలేటికి ఇవ్వాల్సిన బాధ్యత జారే పై ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన మూల్యం చెల్లించుకోక తప్పదని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్కు గెలిపించి పెడతానని సవాల్ చేసి ఉన్నారు. అలాంటి పరిస్థితులలో అప్రమత్తంగా ఉండాల్సింది పోయి గెలుస్తామని ధీమాతో ఉండటం చాలా పొరపాటుని విశ్లేషకులు చెప్తున్నారు.

## వంద కోట్లు ఉఫ్!

(మొదటి పేజీ తరువాయి భాగం)

రూ.100-150 కోట్ల దాకా ఖర్చు చేసే నియోజకవర్గాలు దాదాపు 25 ఉంటాయి. నామినేషన్ల పర్వం మొదలుకుని, ప్రచార ఘట్టం, పార్టీ నాయకుల కొనుగోళ్లు, వాహనాలు, ప్రచార సరంజామా సమకూర్చుకోవడం, ఓటర్లకు డబ్బు పంపిణీ చేయడం వంటి అన్ని ఖర్చులూ కలిపితే.. కొంత మంది అభ్యర్థులు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా ఒకే అభ్యర్థి రూ.100 కోట్ల వరకు ఖర్చు పెడుతున్న నియోజకవర్గాలు. ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో రెండు చొప్పున, హైదరాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఒక్కో ఓటుకు రూ.2-3 వేల వరకు పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లాలో ఓ పార్టీ నేత.. తన స్థానం పరిధిలోని ఒక మండలంలో ఏకంగా రూ.5 వేల చొప్పున పంపిణీ చేశారు. అదే నేత మిగతా మండలాల్లో రూ.3 వేల చొప్పున పంచినట్లు సమాచారం. హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్ తదితర జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లోనూ ఈ స్థాయిలో డబ్బు పంపిణీ చేస్తున్నారు. అంతేకాదు.. అవసరమైతే రెండో విడతలో మరో రూ.1000-2000 చొప్పున పంచడానికి కూడా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం లక్షన్నర నుంచి 2 లక్షల మంది ఓటర్లకు డబ్బు పంపిణీ చేయాలని పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇలా ఒక్కో ఓటరుకు అన్ని పార్టీల అభ్యర్థులు పంపిణీ చేసే మొత్తం కలిపి రూ.8000 అవుతుందనుకుంటే.. ఆ నియోజకవర్గంలో మొత్తం పంపిణీ ఖర్చు రూ.80-120 కోట్లకు చేరుతుంది.



యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ – 28, నవంబర్ : జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ మంగళవారం పాల్వంచ లోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపుకు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. లెక్కింపు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. లెక్కింపు కేంద్రంలో ఐరన్ మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాలు నిర్దేశించిన స్థలంలో నిలుపుదల చేసే విధంగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణకు ఆర్ అండ్ బి ఈఈ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారిలకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి రిసెప్షన్ కేంద్రాల నుండి అత్యంత పటిష్ట భద్రతతో స్ట్రాంగ్ రూముకు ఈవిఎం లు తరలించనున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో పాల్వంచ మున్సిపల్ కమీషనర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చేసిన పనిని చూసి ఓటేయ్యండి

యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు : పదేళ్ళలో ఎమ్మెల్యేగా తాను చేసిన పనిని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని కూక ట్పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రచారానికి చివరి రోజు కావడంతో నియోజికవర్గాన్ని మొత్తం చుట్టేలా కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూకట్పల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని, ఓటు వేసే ముందు ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని గమనించి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కే పట్టం కట్టాలని కోరారు. మల్కాజిగిరి నుండి పార్లమెంట్ సభుడిగా గెలిచిన రేవంత్ రెడ్డి నియోజికవర్గానికి చేసింది ఏమీ లేదని, స్థానికుడైన తనకు పరిష్కరించిన, పరిష్కరిం చాల్సిన సమస్యల పై పూర్తి అవగాహన ఉందని, బయట నుండి వచ్చిన వారికి నియోజికవర్గం పై అవగాహన కూడా లేదని, ఓటు వేసే ముందు అన్ని విధాలా ఆలోచించి అభివృద్ధి, శాంతి భద్రతలతో మతసామరస్యాన్ని కాపాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేయాలని తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళదామని కోరారు.

## సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

యదార్థవాది, పటాన్ చెరు, 28 నవంబరు : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ 40 పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,97,237 ఇందులో 2,05,045 ఓట్లు పురుషులు కాగా 1,92,116 ఓట్లు మహిళలు ఉన్నారు మిగిలిన 76 ఓట్లు ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. మొత్తం 405 పోలింగ్ స్టేషన్లో ఉండగా ఇందులో సమస్యాత్మకంగా 71 పోలింగ్ స్టేషన్లో గుర్తించారు మిగిలిన పోలింగ్ స్టేషన్లో సీసీ కెమెరాలు వెబ్ కాస్టింగ్ వీడియో కవరేజ్ ద్వార పరిశులించనున్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లో మాత్రం గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## మలక్ పేటలో పోటాపోటి బైకు ర్యాలీలు

యదార్థవాది, మలక్ పేట, 28 నవంబరు : యకుత్‌పురాలో ఎన్నికల ప్రచారం తుది పర్వానికి చేరడంతో రాజకీయ పార్టీలు ప్రచార వేగాన్ని పెంచారు. బి.ఆర్.స్.,ఎంఐఎం, బీజేపీ ,కాంగ్రెస్ అభ్యర్థులు డివిజన్ల వారిగా బైక్ ర్యాలీలు చేసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. యకుత్ పురా నియోజకవర్గం లో బి.ఆర్.స్. అభ్యర్థి సామ సుందర్ పెద్దయెత్తున్న డీజే పాటల నడుమ పెద్ద బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి వీరేందర్ యాదవ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. 30వ తేదీ పోలింగ్ తేదీన పోలింగ్ బూతులో మహిళ సి.ఆర్.పి.ఫ్ పోలీస్ సిబ్బంది తో మహిళ ఓటర్లను పరిశీలించారు. దొంగ ఓటర్లను చెక్ పెట్టె విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని వీరేందర్ యాదవ్ కోరారు

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

యదార్థవాది, సనత్ నగర్, 28 నవంబరు : తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు విసుగెత్తి ఉన్నారు. ప్రతీకారం తీర్చుకోవడం కోసం 30 తారీకు కోసం ఎదురు చూస్తున్నారని సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ స్పష్టం చేశారు.. సనత్ నగర్ నియోజవర్గంలో చివరి రోజు కాంగ్రెస్ ర్యాలీలో పాల్గొన్న నీలిమ మహంకాళి దేవాలయం వద్ద ర్యాలీ ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. సనత్ నగర్ లో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి తలసాని రౌడీ ఇజం, అవినీతి పరిపాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని హస్తం గుర్తుపై ఓటు వేసి మీకు మీరు న్యాయం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా పోలింగ్ కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

కేంద్రాలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు ర్యాంప్‌లను ఏర్పాటు చేశా రు. తాగునీరు, మూత్రశాలలు, వెలుతు రు, వాలంటీర్లను ఏర్పాటు చేశారు. గతా నికి కంటే భిన్నంగా పోలింగ్ కేం ద్రాలు ఉండే విధంగా చూస్తున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2290 మంది అభ్యర్థులు తమ భవిష్యత్‌ను పరీక్షించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం పూర్తి చేసింది. అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని హెూరెత్తించారు. ఈ సారి అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో హెూం ఓటింగ్ కల్పించారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు వారి అవసరాలను నిరంతరం తీర్చుతున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ ప్రాంతాల్లో కార్పొరేటర్లు, నేతల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు జరిగాయి. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, సీనియర్ నేతలు మోతే శోభన్ రెడ్డి, కరాటే రాజు, కంది నారాయణ, లింగాని శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. తొలుత సితాఫల మండీ నుంచి బైక్ ర్యాలీని పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 50 సంవత్సరాల్లో చెప్పట్టని ఎన్నో పనులను కేవలం గడచిన పదేళ్ళ వ్యవధిలోనే చేపట్టామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారం, మున్సిపల్ మంత్రి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతున్నామని తెలిపారు. 50 సంవత్సరాలుగా కేవలం కాగితాలకే పరిమితమై, నాయకుల వాగ్దానలకే మితంగా నిలిచిన తుకారాం గేటు నిర్మాణం పనులు దాదాపు 72 కోట్ల రూపాయల నిధులను వినియోగించి నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తెచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నుంచి రూ.30 కోట్ల



ప్రత్యేక నిధులతో సితఫలమండీలో ప్రభుత్వ ప్రైమరీ, హై స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీ కొత్త భవనాలను నిర్మించే పనులు చురుకుగా సాగుతున్నాయని, సికింద్రాబాద్ లో జూనియర్, డిగ్రీ కాలేజిలు లేని లోటును తీర్చి, 50 ఏళ్ళ స్థానికుల కలను నేరవేర్చడంతో పాటు కొత్త భవనాల నిర్మాణం పనులు కూడా చేపట్టడం విశేషమని తెలిపారు. అదే విధంగా సికింద్రాబాద్ పరిధిలో 10 స్కూల్ లను ఎంపిక చేసి రూ.50 లక్షల చొప్పున నిధులతో సదుపాయాలు కల్పిస్తిన్నామని, అడ్డగుట్ట, జమే ఉస్మానియా, లాలాపేట ప్రభుత్వ స్కూల్ లలో సదుపాయాల మెరుగుకు, తరగతి గదుల నిర్మాణం, ఇతరత్రా సదుపాయాలకు రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయడంతో పాటు తన సొంత నిధులతో పలు స్కూల్ లలో విద్యార్థులతో పుస్తకాలు, కంప్యూటర్ లను సమకూర్చామని తెలిపారు. పేద, మధ్య తరగతుల వారికి సితాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతోందని, లాలాపేట, అడ్డగుట్టలో మరో రెండు ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అందరికి ఉపాధి అవకాశాలు కల్పించే సెట్విన్ శిక్షణా కేంద్రం సితాఫలమండీ లో స్థాపించామని, సికింద్రాబాద్ పరిధిలోని యువతీ యువకులే కాకుండా సనత్ నగర్, మల్కాజిగిరి, కంటోన్మెంట్, ముషీరాబాద్ నుంచి రోజూ పెద్ద సంఖలో యువత దీనిని వినియోగించుకుంటున్నారని తెలిపారు.



యదార్థవాది, కురవి, నవంబర్ 28 : బహుజన బిడ్డలు రాజకీయాల్లో రాణించుటకు అవకాశం కల్పించాలని డోర్నకల్ నియోజకవర్గ బియంపి అసెంబ్లీ అభ్యర్థి గుగులోతు రవీందర్ నాయక్ కోరారు.మండల కేంద్రంలో విలేకరుల సమావేశాలు మాట్లాడుతూ.. బహుజన్ ముక్తి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు.జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు,విద్య,వైద్యం అందరికీ ఉచితంగా అందించడం,ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరుపుతామన్నారు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పన,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ కులాలకు, పదోన్నతులు కల్పిస్తామన్నారు. అన్నదాతలు తమ పంటకు తామే ధర నిర్ణయించుకునే విసులుబాటు కల్పిస్తామన్నారు. పరిశ్రమలను జాతీయం చేసి ప్రతి ఇంటికి ఉద్యోగం,ఉపాధి కల్పిస్తామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి,ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఆదివాసి,ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ను అమలు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు.మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.బీసీని ముఖ్యమంత్రిని చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానికున్ని డోర్నకల్ మండల వాసి నైనా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.కార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ,తుడుం దెబ్బ భద్రాద్రి జిల్లా కార్యదర్శి దుగ్గారపు వీరభద్రం తదితరులున్నారు.

# కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపు ఖాయం

### కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వ రావు



యదార్థవాది, కొత్తగూడెం టౌన్ – 28, నవంబర్ : కొత్తగూ డెంలో పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు స్పష్టం చేశారు. కూనంనేని రాజకీయాల్లో నిజా యితీగల ప్రజల వ్యక్తి అని పోట్ల అన్నారు. ఈనెల 30న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆయన తన క్యాంపు కార్యాల యంలో సోమవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని నాలుగు దశాబ్దాలు ఉద్యమ చరిత్రలో మచ్చలేని మనిషిగా పేరు సంపాదించారని పొట్ల వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తన జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసి లాఠీ దెబ్బలు తిని జైలు పాలైన చరిత్ర కోణంనేనికి ఉందన్నారు. అలాగే ఇప్పుడు పోటీలో ఉన్న ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు ప్రజల కోసం ఏనాడూ ఉద్యమించింది లేదన్నారు. కేవలం డబ్బు సంపాదన హెూదా కోసం మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని బియర్ ఎస్, ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులపై విరుచుకుపడ్డారు. ఆ అభ్యర్థులు ఓట్ల కోసం ఇంటింటికి తిరిగి ఇప్పుడు గెలుపు కోసం ప్రాధాయపడుతున్నారని గెలిచాక కనీసం మొత్త తొక్కనీయరని విమర్శించారు. అందుకే ప్రజల క్షేమ కోరుకునే కాంగ్రెస్,సిపిఎం, సిపిఐ ఎంఎల్ టీడీపీ,టీజేఎస్ ప్రజా పంథా, పార్టీలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనమనేని గెలిపించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. ఆయన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులుగా, కార్యకర్తలు గా తమపై బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు గొప్పల కోసం ప్రవేశపెట్టినప్పటికీ వాటి అమలులో విఫలమైందని సామాన్యుల నుంచి పథకాల పేర ఆ పార్టీ నాయకులు కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ కు టికెట్ రాలేదని కొందరు నాయకులు కార్యకర్తలు తొలుత కొంత అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ తాము అందరిని సమన్వయం పరిచి సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపు కోసం ఏకమయామని స్పష్టం చేశారు.

కొత్తగూడెంలో కూనంనేని అత్యధిక మెజారిటీతో గెలుస్తారని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దయానంద, బాలశౌరి, ధర్మారావు, రజియా బేగం, మౌలానా, సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, దళిత సంఘాల నాయకులు పూసపాటి శీను, మంద హనుమంతు, ఆంతోటి నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 97 నియోజకవర్గాల్లో కేసీఆర్ సభలు

యదార్థవాది, హైదరాబాద్, 28 నవంబరు : తెలంగాణలో హ్యాట్రిక్ కొట్టాలన్నది బీఆర్ఎస్ లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ప్రజా వ్యతిరేకతను కూడా పాజిటివ్‌గా మార్చుకునేందుకు చివరి వరకు ప్రయత్నిస్తోంది. హ్యాట్రిక్ కొట్టి... రికార్డ్ సృష్టించాలని విశ్వప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను భుజాలపై వేసుకున్న సీఎం కేసీఆర్... ముమ్మరంగా ప్రచారం చేశారు. అక్టోబర్ 15 నుంచి ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటున్నారు. ముందు రోజుకు రెండు, మూడు నిర్వహించిన సీఎం కేసీఆర్... ఎన్నికలకు 15 రోజుల ముందు నుంచి ప్రచారాన్ని మరింత విస్తృతం చేశారు. రోజుకు నాలుగు సభల్లో పాల్గొన్నారు. అక్టోబర్ 15న ఎన్నికల ప్రచారం ప్రారంభించిన సీఎం కేసీఆర్. ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించి అదే రోజు హుస్నాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఆ తర్వాత రోజుకు రెండు, మూడు, నాలుగు చొప్పున సభల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన 15 నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏడు నియోజకవర్గాలు మినహాయించి రాష్ట్రాన్ని మొత్తం చుట్టేశారు. నిన్నటి వరకు 94 సభల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్... ఇవాళ రెండు సభల్లో పాల్గొననున్నారు. ఇవాళ కేసీఆర్ సొంత నియోజకవర్గం అయిన గజ్వేల్‌లో సభతో కేసీఆర్ ప్రచారం ముగుస్తవుంది.సీఎం కేసీఆర్... తన సభల్లో ప్రతిపక్షాలపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. ముఖ్యంగా కరెంట్, రైతుబంధు, ధరణిని ప్రధాన ప్రచార అస్త్రాలుగా మార్చుకున్నారు కేసీఆర్. కాంగ్రెస్ వస్తే... 24గంటల కరెంట్ ఉండదని ప్రచారం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డే ఆ విషయం చెప్పారని... 24గంటల కరెంట్ అవసరం లేదు.. మూడు గంటల ఇస్తే సరిపోతుందని చెప్పారని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. అలాగే మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దండగ అన్న విషయాన్ని కూడా ప్రచారం చేశారు. ఇక... అతి ముఖ్యమైనది ధరణి... కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని అంటున్నారని... అదే జరిగితే.. మళ్లీ దళారుల రాజ్యమే వస్తుందన్నారు కేసీఆర్. 24గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, ధరణిని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్‌కు ఓటు వేస్తే... తాను కూడా ఏమీ చేయలేనని చెప్పారు కేసీఆర్. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్న కాంగ్రెస్ ప్రచారానికి కూడా కౌంటర్ ఇచ్చారు సీఎం కేసీఆర్. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులే ఉన్నాయని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమే సుభిక్షంగా ఉండి ఉంటే... ఎన్టీఆర్ రెండు రూపాయలకు బియ్యం ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చేదని పదేపదే ప్రశ్నించారు. ఏం చేశారని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని ప్రశ్నించారు. అలాగే.. కాంగ్రెస్ వస్తే కుర్చీల కొట్లాట తప్ప ఇంకేమీ ఉండదని కూడా చెప్పారు సీఎం కేసీఆర్. కాంగ్రెస్‌లో 12 మంది సీఎం అభ్యర్థులు ఉన్నారని... పదవి కోసం కొట్టుకునే వారే తప్ప.. ప్రజల కోసం పనిచేసే వారు ఆ పార్టీలో లేరన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు కావడం లేదని... తెలంగాణలో కాంగ్రెస్ వచ్చినా అలాగే ఉంటుందని చెప్పారు. అంతేకాదు... కాంగ్రెస్ వస్తే ఏది చేయాలన్న ఢిల్లీ బాసుల అనుమతి తీసుకోవాల్సి వస్తుందని.. కానీ, బీఆర్ఎస్ ఢిల్లీ బాసులు లేరని కూడా ప్రజలు స్పష్టంగా వివరించారు. 50ఏళ్ల కాంగ్రెస్ పాలన.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడా చూసి ఓటు వేయాలని ప్రజలకు పదేపదే విజ్ఞప్తి చేశారు సీఎం కేసీఆర్. తెలంగాణ ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్... తెలంగాణ ఇవ్వలేదని.. ఇచ్చేలా తాము పోరాడామని అన్నారు సీఎం కేసీఆర్. 2004లోనే తెలంగాణ ఉచ్చుంటే.. వందలాది మంది బలిదానాలు చేసుకునేవారు కాదన్నారు. కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని దీక్ష చేపట్టిన తర్వాత.. తెలంగాణ ఇవ్వక తప్పని సరి పరిస్థితి ఏర్పడిందని... అందుకే తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఈ ఎన్నికల్లో మూడోసారి గెలిచిన తర్వాత సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున నిర్వహించుకుంటామన్నారు. పెన్షన్‌ను దశల వారీగా 5వేలు చేస్తామన్నారు సీఎం కేసీఆర్. అలాగే గ్యాస్ సిలిండర్‌ను 400 రూపాయలకే ఇస్తామన్నారు. అలాగే.. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం ఇస్తామని చెప్పారు. రైతుబంధును 16వేలకు పెంచుతామన్నారు. వీటితోపాటు మరిన్ని హామీలను కూడా ప్రకటించారు సీఎం కేసీఆర్. తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాల్సి అవసరం ఉందని... ఇప్పుడు రాష్ట్రం కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తే అది అసాధ్యమని అన్నారు. అందుకే... మూడోసారి కూడా బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజా ఆశీర్వాద సభల్లో.. ఓటర్లకు విజ్ఞప్తి చేశారు సీఎం కేసీఆర్.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి భాగం)

వారం రాత్రి కల్లా ఎన్నికల పరిశీలకుల సమక్షంలో పూర్తి చేస్తారన్నారు. ఈవీఎంల్లో సమస్యలు తలెత్తితే వాటి పరిష్కారానికి ఇసీఐఎల్ ఇంజనీర్లు అందు బాటులోకి వచ్చారన్నారు. మంగళవారం రాత్రి ఎన్నికల కమిషన్‌కు, ఎన్నికల అధికారులకు ఎంతో ముఖ్యమైనదని, బహుమతులు, మద్యం, నగదు పంపిణీ జరిగితే వాటిపై చర్యలు తీసుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండ టానికి కంట్రోల్ రూం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణి చేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వికాస్ రాజ్ చెప్పారు. అక్కడే ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, అక్కడే ఓటు వేయవచ్చన్నారు. అక్కడే పోలింగ్ సామగ్రి కూడా అక్కడే అందిస్తామని పేర్కొన్నారు. వారికి రవాణాకు వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుగా సూచించిన రూట్లో కాకుండా ఎక్కడికి వెళ్లకూడదని, వేరే దారి గుండా వెళ్లవద్దని ఆయన స్పష్టం చేశారు. టీ కానీ ఇతర అవసరాలకు కూడా వాహనాలను నిలపవద్దని వెల్లడించారు.

మాక్ పోలింగ్‌ను నిర్వహించడానికి గురువారం ఉదయం 5.30 గంటల కల్లా అభ్యర్థుల ఏజెంట్లు రావాలని వికాస్ రాజ్ సూచించారు. ఓటరు స్లిప్పులు గుర్తింపు కార్డుగా పరిగణలోకి తీసుకోమని, ఓటరు కార్డు లేదా ఇతర 12 రకాల కార్డుల్లో ఏదైనా ఒకటి తేవాలని వికాస్ రాజ్ తెలిపారు. రాజకీయ పార్టీలు ఇచ్చే ఓటర్ స్లిప్పుపై అభ్యర్థి పేరు, గుర్తు, పార్టీ పేరు ఏవి ఉండకూడదని, వైట్ పేపర్‌పై ముద్రించిన వాటిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. హెూం ఓటింగ్‌లో దరఖాస్తు చేసుకున్న 94 శాతం మంది ఓటు వేశారని వికాస్ రాజ్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు బుధవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కూడా ఓటు వేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంగళవారం గచ్చిబౌలి స్టేడియంలో పోస్టల్ బ్యాలెట్ సంబంధిత నియోజకవర్గాల నుంచి సేకరించామన్నారు.

ఈవీఎంల దగ్గరికి పోలింగ్ ఏజెంట్లు వెళ్లవద్దని వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. ఓటర్లు ఫోన్ వెంట తేవద్దని, ఓటింగ్ సీక్రెట్‌గా వేయాల్సి ఉంటుందని, ఓటును ఫోటో తీయడానికి వీలులేదని తెలిపారు. రాష్ట్రంలో 35,655 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తామని ప్రకటించారు. ఒకే దగ్గర ఎక్కువ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలు ఉన్న 7571 దగ్గర బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

12 వేల పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని వికాస్ రాజ్ చెప్పారు. రాష్ట్రంలోని పోలింగ్ కేంద్రాలను 3806 సెక్టార్‌లుగా విభజించామని, పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు పని చేయకపోయినా, ఇతర సమస్యలు ఏమైనా ఉత్పన్నమైతే వాటిని సెక్టార్ అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఇప్పటి వరకు రూ.737కోట్లు విలువైన నగదు, వస్తువులు, మద్యాన్ని సీజ్ చేశామన్నారు. ఇందులో రూ.302కోట్ల నగదు, రూ.125కోట్ల మద్యం, రూ.40కోట్ల డ్రగ్స్, రూ.186కోట్ల మెటల్స్, రూ.84కోట్లు ఉచిత బహుమతులను సీజ్ చేశామన్నారు.

హెూం ఓటింగ్‌లో 27,178 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారిలో 80 ఏండ్ల వయస్సు గల వారు 15,999 మంది, దివ్యాంగులు 9,459 మంది, అత్యవసర సేవల సిబ్బంది 1,720 మంది ఉన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు 1.48 లక్షల మంది ఉన్నారు. 10, 191 మంది సర్వీస్ ఓటర్లు ఓటు హక్కు డౌన్ లోడ్ చేసుకున్నారు.

# శృతి హాసన్.. వ్వాటే గోల్డెన్ బ్యూటీ..



టైమ్ తో సంబంధం లేకుండా స్టార్ హోదాను పెంచుకుంటున్న వారిలో శృతిహాసన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. టైమ్ తో సంబంధం లేకుండా స్టార్ హోదాను పెంచుకుంటున్న వారిలో శృతిహాసన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి వచ్చి చాలా కాలం అయింది. అయినప్పటికీ అదే తరహాలో హీరోయిన్ గా చక్రం తిప్పుతోంది. కేవలం యువ హీరోలతో మాత్రమే కాకుండా అగ్ర హీరోలతో కూడా అవకాశాలు అందుకుంటూ సరికొత్త తరహాలో ముందుకు సాగుతోంది. ఒకవైపు మాస్ కమర్షియల్ సినిమాలు చేస్తూనే మరొకవైపు విభిన్నమైన ప్రయోగాత్మకమైన సినిమాలు కూడా చేస్తోంది. ఇక ఈ బ్యూటీ వయసు పెరుగుతున్న కొద్ది కూడా ఇంకా పాతికేళ్ల అమ్మాయి తరహాలో గ్లామర్ తో అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో శృతిహాసన్ పోస్ట్ చేసే ఫోటోలు స్టన్ అయ్యేలా ఉంటాయి.

ఇక రీసెంట్ గా కూడా ఒక గోల్డెన్ కలర్ టాప్ లో అమ్మడు మతిపోగొట్టేసింది. ఇక అందాల రాక్షసి అనే ట్యాగ్ కు సరిపోయే విధంగా స్టిల్స్ ఇచ్చింది. అమ్మడు ఎలాంటి స్టిల్ ఇచ్చినా కూడా వైరల్ అవ్వాల్సిందే అని మరోమారు నిరూపించింది. ఒక ఫ్రేమ్ లో వీపుపై ఉన్న టాటూ ను అందంగా హైలెట్ చేయగా మరో పిక్ లో తన పెదవి పై రంగును తగిలించి మరింత వయ్యారంగా కనిపించింది. గ్లామర్ విషయంలో అమ్మడు ఎంత కొత్త తరహాలో ముందుకు సాగుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక తెలుగు తమిళంలో దాదాపు అందరూ స్టార్ హీరోలతో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ప్రస్తుతం కూడా ఉమ్మడి చేతిలో అయితే చాలా పెద్ద సినిమాలే ఉన్నాయి. ముఖ్యంగా ప్రభాస్ తో సలార్ అనే సినిమా చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా డిసెంబర్లోనే పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా భారీ స్థాయిలో విడుదల కాబోతోంది.

ఇక ఆ సినిమాతో పాటు తమిళంలో కూడా రెండు పెద్ద సినిమాలు ఉన్నాయి. నాని హాయ్ నాన్న సినిమాలో కూడా ఒక స్పెషల్ రోల్ చేసింది. ఇక వీటిలో ఏది సక్సెస్ అయినా కూడా అమ్మడు మరొక ఐదేళ్లపాటు స్టార్ హీరోయిన్ గా చక్రం తిప్పుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే అప్పుడప్పుడు సొంతంగా ఈ బ్యూటీ మ్యూజికల్ ఆల్బమ్స్ కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. ఇక నిర్మాతగా కూడా ఆ మధ్య ఒక సినిమాను తెరపైకి తీసుకురాబోతున్నారని టాక్ వచ్చింది. మరి ఆ రూట్లో శృతిహాసన్ ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

# కేతిక శర్మ.. చూపులతోనే చంపేసే అందం



ఈ బ్యూటీ మొదట పూరి జగన్నాథ తనయుడు ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ అనే సినిమాలో నటించింది. ఇప్పుడున్న హీరోయిన్లలో మంచి గ్లామర్ తో ఆకట్టుకునే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. అయితే కొంతమందికి అదృష్టం కలిసి రాకనో లేక సరైన కథలు సెలెక్ట్ చేసుకోలేకనో తెలియదు కాని అస్సలు కెరీర్ ఒక ట్రాక్ లోకి రావడం లేదు. అలా చాలా కాలంగా స్టార్ హీరో హోదా కోసం పరితపిస్తున్న భామలతో కేతిక శర్మ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట పూరి జగన్నాథ తనయుడు ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ అనే సినిమాలో నటించింది. అందులో అమ్మడు గ్లామర్ తోనే కాకుండా రొమాంటిక్ సన్నివేశాలలో కూడా బాగానే నటించింది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏమాత్రం సక్సెస్ కాలేకపోయింది. ఇక ఆ తర్వాత నాగశౌర్య లక్ష్య అని మరొక సినిమా చేసింది. అది కూడా అంతగా వర్కౌట్ కాలేదు.

ఇక సినిమా అవకాశాలు వస్తున్నా రాకపోయినా కూడా ఈ బ్యూటీ ఎప్పటిలానే సోషల్ మీడియాలో మాత్రం తన ఉనికిని చాటుకునే ప్రయత్నం అయితే చేస్తోంది. గ్లామరస్ ఫోటోలతో ఎప్పటికప్పుడు తన ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంటుంది. ఇక రీసెంట్గా అమ్మడు మరొకసారి ఘాటైన సొగసులతో కుర్రాళ్ళు మతిపోయేలా చేసింది. అమ్మడు గతంలో కూడా హీటెక్కించే గ్లామర్ తో కనిపించింది. అయితే ఇప్పుడు మాత్రం చాలా సింపుల్ గా టీ షర్టులో కనిపించి అందంతో ఏదో మాయ చేసే ప్రయత్నం అయితే చేసింది. ఇక ప్రస్తుతం అయితే ఈ బ్యూటీకి పెద్దగా అవకాశాలు అయితే రావడం లేదు. కానీ ఈ విధంగా మాత్రం సోషల్ మీడియాలో తన గ్లామర్ సొగసులతో ఇండస్ట్రీలో అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది.

ఇక గత ఏడాది కేతిక వైష్ణవ తేజ్ తో రంగా రంగా వైభవంగా అనే సినిమా చేసింది. కానీ బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అలాగే పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తేజ్ నటించిన బ్రో సినిమాలో కూడా ఒక పాత్రలో కనిపించింది. కానీ అది కూడా అంతగా సక్సెస్ కాలేకపోయింది. ఇక ప్రస్తుతం అయితే ఒక మీడియం రేంజ్ సినిమాలో అవకాశం దక్కించుకున్నట్లుగా తెలుస్తోంది. మరి ఆ సినిమా అయినా అమ్మడికి కలిసి వస్తుందో లేదో చూడాలి.

# యానిమల్ రష్మిక.. గ్రీన్ లో ఘాటైన షో



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం 'యానిమల్' ప్రమోషన్స్ తో ఫుల్ బిజీగా ఉంది. సినిమాని పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తుండడంతో అన్ని భాషల్లో మూవీ టీం వరుస ప్రమోషన్స్ చేస్తోంది. రణ్ బీర్ కపూర్ హీరోగా నటించిన ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ డిసెంబర్ 1న థియేటర్స్ లో సందడి చేయనుంది. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, ట్రైలర్ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబట్టాయి. సినిమాలో రష్మిక మరింత గ్లామర్ గా కనిపించబోతున్నట్లు ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్ చూస్తే అర్థమవుతుంది. ఇక ప్రమోషన్స్ లోనూ తన గ్లామర్ తో ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. ఇలాంటి తరుణంలో తాజాగా సోషల్ మీడియాలో రష్మిక మందన కు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లిక్స్ రిలీజ్ చేసింది. ఈ ఫోటోల్లో రష్మిక మరోసారి తన గ్లామర్ తో అదరగొట్టేసింది. రష్మిక లేటెస్ట్ ఫోటోలను నెట్ ఫ్లిక్స్ రిలీజ్ చేస్తూ, " మా లక్ష్యం మజ్ను గా ఉండటమే.. రష్మిక మందన అది జరిగేలా చూసుకుంది" అంటూ పోస్ట్ లో పేర్కొంది. ఈ ఫోటోలో రష్మిక నియాన్ గ్రీన్ కలర్ సూట్ ధరించి హాట్ ఫోజులతో కుర్రకారు మతులు పోగొట్టింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ రష్మిక గ్లామర్ కి ఫిదా అవుతూ..' గ్రీన్ సూట్ లో రష్మిక గ్లామర్ అదిరిపోయింది', 'ఈ ఫోటోల్లో రష్మిక చాలా హాట్ గా కనిపిస్తుంది', 'యానిమల్ బ్యూటీ టూ హాట్'.. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. దీంతో రష్మిక లేటెస్ట్ పిక్స్ సోషల్ మీడియా అంతటా వైరల్ గా మారాయి. ఇదిలా ఉంటే నెట్ ఫ్లిక్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మిషన్ మజ్ను' అనే సినిమాలో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ మల్హోత్రా హీరోగా నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక యానిమల్ విషయానికొస్తే.. అర్జున్ రెడ్డి మూవీ ఫేమ్ సందీప్ రెడ్డి వంగ ఈ సినిమాని డైరెక్ట్ చేశారు. సినిమాపై ఇప్పటికే ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ యాక్టర్స్ అనిల్ కపూర్, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫాదర్ అండ్ సన్ బాండింగ్ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతోంది. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ పై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మహేష్ 'యానిమల్' అదిరి పోయింది అంతే...!



మొత్తానికి మహేష్ మేనియా కారణంగా యానిమల్ ప్రీ రిలీజ్ వేడుక అదిరి పోయింది అంతే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా రూపొందిన యానిమల్ సినిమా డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. హిందీలో రూపొందినా కూడా తెలుగులో సినిమాకు ఉన్న క్రేజ్ చూస్తే పిచ్చెక్కి పోతుందని బాక్సాఫీస్ వర్గాల వారు మాట్లాడుకుంటూ ఉన్నారు. సందీప్ వంగ దర్శకత్వం వహించడంతో పాటు నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటించడం వల్ల తెలుగు ప్రేక్షకులు యానిమల్ ను ఓన్ చేసుకున్నారు అనడంలో సందేహం లేదు. తాజాగా మల్లారెడ్డి యూనివర్శిటీలో జరిగిన యానిమల్ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హిట్ అయిన తీరు చూస్తే బాలీవుడ్ వారికి కూడా మతిపోవడం ఖాయం.

యానిమల్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మహేష్ బాబు, రాజమౌళి ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. స్టేజ్ పై మహేష్ బాబు మాట్లాడితేనే గొప్ప విషయం. అలాంటిది రెండు మూమెంట్స్ చేయడంతో పాటు, సుమ అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా చెప్పాడు. మొత్తానికి మహేష్ మేనియా కారణంగా యానిమల్ ప్రీ రిలీజ్ వేడుక అదిరి పోయింది అంతే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. టైర్ 2 హీరోలు కూడా పాన్ ఇండియా సినిమాలు అంటూ ఉన్న ఈ సమయంలో ఇంత క్రేజ్, స్టార్ డమ్ ఉన్న మహేష్ బాబు మాత్రం పెద్దగా పాన్ ఇండియా అనే కాన్సెప్ట్ ను నమ్మడం లేదు. తాను ఏ సినిమా చేసినా కూడా తెలుగు రాష్ట్రాల బాక్సాఫీస్ లను కొల్లగొట్టే విధంగా ఉండేలా చూస్తున్నాడు.

అలాంటి మహేష్ బాబు ఈసారి వద్దు అనుకున్నా కూడా రాజమౌళి తో చేయబోతున్న సినిమా పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ అయ్యేలా ఉంది. రాజమౌళికి ఉన్న క్రేజ్, మహేష్ బాబుకి ఉన్న స్టార్ ఫాలోయింగ్ తో వీరి కాంబో మూవీ గత రికార్డులను తూడ్చి పెట్టడం ఖాయం అంటున్నారు. యానిమల్ ప్రీ రిలీజ్ వేడుకలో హీరో రణబీర్ కపూర్ మాట్లాడుతూ మహేష్ గురించి చేసిన వ్యాఖ్యలు, ఇతరులు మహేష్ బాబు గురించి చేసిన కామెంట్స్ తో ఆయన స్థాయి మరింత పెరిగింది అనడంలో సందేహం లేదు. మహేష్ బాబు ఈ ఈవెంట్ లో కనిపించిన సందర్భంగా వేసుకున్న ఔట్ ఫిట్ గురించి కూడా ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఎంత సింపుల్ గా మహేష్ బాబు ఈ భారీ ఈవెంట్ కి వచ్చాడో చూసి అంతా కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒక భారీ రాజకీయ సభ ను తలపించే విధంగా యానిమల్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి జనాలు హాజరు అయ్యారు. ఆ జనాలను చూసి బాలీవుడ్ మీడియాతో పాటు బాలీవుడ్ వర్గాల వారు అవాక్కయ్యి ఉంటారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.